వైభవంగా బతుకమ్మ వేడుకలు

జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ వేడుకలు ప్రారంభమయ్యాయి. ఆదివారం మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మను ఆడపడుచులు అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి, గౌరమ్మను అలంకరించారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ పాటలు పాడుతూ.. ఆటలు ఆడారు. అనంతరం బతుకమ్మలను చెరువుల్లో నిమజ్జనం చేశారు.

\- సాక్షి నెట్‌వర్క్


మొగుళ్లపల్లి: బతుకమ్మ ఆడుతున్న మహిళలు


చిట్యాల: బతుకమ్మను తీసుకెళ్తున్న కవలలు


కాటారం: బతుకమ్మ పేరుస్తున్న కాటారం ఏఎంసీ చైర్‌పర్సన్ పంతకాని తిరుమల


కాటారంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



బతుకమ్మలతో యువతులు


చిట్యాలలో..


రేగొండ: తిరుమలగిరిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


టేకుమట్లలో.


కాళేశ్వరం: ఆలయ ఆవరణలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


చిట్యాల: కైలాపూర్‌లో..


భూపాలపల్లిలో బతుకమ్మలను తీసుకువస్తున్న మహిళలు


టేకుమట్ల: రాఘవరెడ్డిపేటలో..


తాడిచర్లలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


భూపాలపల్లి అర్బన్: బతుకమ్మలతో మహిళలు


భూపాలపల్లి అర్బన్: బతుకమ్మ ఆడుతున్న మహిళలు


రేగొండలో బతుకమ్మలతో బయలుదేరుతున్న మహిళలు


కొత్తపల్లిగోరిలో..

క్లుప్తంగా

నేటి నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు

కాటారం: మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నేడు(సోమవారం) నుంచి మండల కేంద్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు మద్ది నవీన్‌కుమార్ తెలిపారు. తొమ్మిది రోజుల పాటు అమ్మవారిని పలు రూపాల్లో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని నవీన్‌కుమార్ కోరారు.

ఏబీవీపీ నాయకుల సంబురాలు


సంబురాలు చేసుకుంటున్న నాయకులు

చిట్యాల: ఢిల్లీ హెచ్‌సీయూలో ఏబీవీపీ గెలుపు సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో ఏబీవీపీ నగర కార్యదర్శి అజయ్ ఆధ్వర్యంలో సంబురాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ ప్రాంత హాస్టల్స్ కన్వీనర్ రాజ్‌కుమార్, బీజేపీ మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేశ్ గౌడ్, నాయకులు మండల రాజమౌళి, ఏబీవీపీ నాయకులు సాయిచరణ్, కౌశిక్, శశివర్ధన్, కృష్ణ, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

నగదు అందజేత


క్రీడాకారులతో రాజేశ్

చిట్యాల: మండలంలోని చల్లగరిగలో బతుకమ్మ, దసరా పండుగను పురస్కరించుకుని క్రికెట్ క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ రజక విద్యార్థి సంఘం ఇన్‌చార్జ్, బీఆర్‌ఎస్ పార్టీ విద్యార్థి విభాగం నాయకుడు కోరపల్లి రాజేశ్ ఆదివారం క్రీడాకారులకు రూ.5వేలు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్లు కుంభం క్రాంతి కుమార్‌రెడ్డి, కర్రె అశోక్ రెడ్డి, క్రికెట్ క్రీడా కమిటీ అధ్యక్షుడు ఇంచర్ల రాకేశ్, గ్రామస్తులు మార్క నగేష్ శ్రీకాంత్, వేణు, గొల్లపల్లి రాజు, చల్లా శ్రీనివాస్‌రెడ్డి, దామెర రాజు, గుండెపురెడ్డి రాజు, సంపత్, దేవేందర్, సంపత్, సురేష్ పాల్గొన్నారు.

సన్మానం


సన్మానిస్తున్న నాయకులు

గణపురం: మండల కేంద్రానికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకుడు బొల్లి బాబు ప్రేమలత కూతురు భవ్యశ్రీ ఆసిఫాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. దీంతో ఆదివారం అంబేడ్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు రాజేందర్ ఆధ్వర్యంలో భవ్యశ్రీని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ రాష్ట్ర వైస్ చైర్మన్ దూడపాక శంకర్, నాయకులు శంకరయ్య, స్వామి, దుర్గయ్య, రమేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం



మల్హర్: చంద్రుపట్ల అనసూయమ్మ చారిటబల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రం తాడిచర్లలోని పాత జిల్లాపరిషత్ పాఠశాల ఆవరణలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పెద్దపల్లి జిల్లా మంథని రెనీ ఆస్పత్రి గోదావరిఖని రుద్ర సత్యం బాబు పిల్లల ఆస్పత్రుల సహకారంతో పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సత్యం బాబు, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ లక్ష్మినారాయణ చిన్నపిల్లలు, పెద్దవారిలో వస్తున్న సీజనల్ వ్యాధులు, బీపీ, షుగర్, ఈసీజీ తదితర పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందించారు. ఈ మెగా హెల్త్ క్యాంపు ద్వారా 500 మందికి పరీక్షలు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం అనసూయమ్మ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు డాక్టర్లను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాడిచర్ల మాజీ సర్పంచ్ మల్క మోహన్‌రావు, అనసూయమ్మ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ బండ శ్రీకాంత్ పటేల్, సభ్యులు గంగాధరీ సమ్మయ్య, నిసాన్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు వైద్యశిబిరం

మల్హర్: మండలంలోని ఎడ్లపల్లి శభాష్‌నగర్ గ్రామంలో తాడిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నేడు (సోమవారం) వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు వైద్యాధికారి వినయ్ భాస్కర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు నిర్వహించే వైద్య శిబిరాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఇసుక రవాణా అడ్డగింత ఓ హైడ్రామా

- బీఆర్‌ఎస్ యూత్ మండల అధ్యక్షుడు కిరణ్


మాట్లాడుతున్న కిరణ్

కాటారం: ఇసుక అక్రమ రవాణాను ఉపేక్షించబోమని అడ్డుకట్టవేస్తున్నామని మంత్రి శ్రీధర్‌బాబు చెప్పడం ఓ హైడ్రామా అని బీఆర్‌ఎస్ యూత్ మండల అధ్యక్షుడు రామిళ్ల కిరణ్ ఆరోపించారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో ఇసుక రవాణా అనేది జరగడం లేదని చూపించుకోవడానికి కాటారం నుంచి భూపాలపల్లికి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారని పేర్కొన్నారు. పట్టుబడిన ట్రాక్టర్లు అన్ని కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన కార్యకర్తలవి అని మంత్రి వారి నోట్లో మట్టి కొట్టారని ఆరోపించారు. వందలాది ఇసుక లారీలు ఎలాంటి డీడీలు లేకుండా ఈ ప్రాంతం నుంచి హైదరాబాద్‌కు తరలివెళ్తున్నాయని అన్నారు. అధికారులు లారీలను పట్టించుకోకుండా పొట్టకూటి కోసం బతికే సాధారణ ట్రాక్టర్ల యజమానులపై ఉక్కుపాదం మోపుతున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు మానెం రాజబాబు, చెన్నూరి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్‌బాపూజీకి ఘన నివాళి

కాటారం: తెలంగాణ ఉద్యమ నాయకుడు కొండా లక్ష్మణ్‌బాపూజీ వర్ధంతిని ఆదివారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో పద్మశాలి సంఘం నాయకులు నిర్వహించారు. లక్ష్మణ్‌బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం మంత్రి పదవిని సైతం వదిలేసిన మహోన్నత వ్యక్తి లక్ష్మణ్‌బాపూజీ అని కొనియాడారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడారని పేర్కొన్నారు. ఈ నెల 27న లక్ష్మణ్‌బాపూజీ జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నందున గారెపల్లిలో నిర్వహించే కార్యక్రమానికి పద్మశాలీ కులస్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు దోమల సమ్మయ్య, నాయకులు మాచెర్ల రాజేందర్, కొండ వెంకటేశ్వర్లు, గాదె రమేశ్, వలుస వెంకటేశ్వర్లు, దాసరి గట్టయ్య, పల్నాటి బలరాం, అమృత సంతోష్, దోమల రాజశేఖర్, దోమల సురేశ్, ఎలుగం రాజనారాయణ పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం..

- కాంగ్రెస్ అర్బన్ అధ్యక్షుడు దేవన్


భూపాలపల్లి రూరల్: వెంకటరమణారెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

భూపాలపల్లి రూరల్: నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడే ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం అని కాంగ్రెస్ పార్టీ అర్బన్ అధ్యక్షుడు దేవన్ అన్నారు. ఎమ్మెల్యేపై బీఆర్‌ఎస్ నాయకులు అనుచిత వాఖ్యలు చేశారని ఆదివారం అంబేడ్కర్ సెంటర్‌లో కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మాజీ సీఎం కేసీఆర్, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా దేవన్ మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని సీఎం రేవంత్ రెడ్డి, నియోజకవర్గాన్ని సత్యనారాయణరావు అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు చల్లూరి మధు, మాజీ కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్ రవీందర్, సజ్జనపు స్వామి, చల్ల రేణుక, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, నాయకులు అంబాల శ్రీనివాస్, క్యాతరాజు సాంబమూర్తి, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు మధుకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు చల్లూరి సమ్మయ్య మహేష్‌రెడ్డి, నాగపూరి సమ్మయ్య, సహదేవ్, పానుగంటి హారిక, పైడిపల్లి రమేష్, శ్రీనివాస్,బౌతు రాజేష్, పానకంటి శ్రీనివాస్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఆరోపణలు

రేగొండ: మండలంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుపై ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య విమర్శించారు. మండల కేంద్రలోని కాంగ్రెస్ పార్టీ కార్యాయలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేళ్ల బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో జరగని అభివృద్ధి ప్రజా ప్రభుత్వంలో చేస్తుంటే జీర్ణించుకోలేక పోతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజల మద్దతుతో పలు పథకాలను ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తోందన్నారు .భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, పున్నం రవి, వీరబ్రహ్మం, గండి తిరుపతి, దేవేందర్ పాల్గొన్నారు.

డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి


సమావేశంలో మాట్లాడుతున్న మహేందర్

భూపాలపల్లి రూరల్: కేటీకే ఓసీ–2లో ఎస్‌వీఈసీ కంపెనీ ప్రైవేట్ వోల్వో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని ఆ యూనియన్ అధ్యక్షుడు బడితెల మహేందర్ అధికారులను, ఎమ్మెల్యే సత్యనారాయణరావును కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డ్రైవర్లతో కలిసి ఆయన మాట్లాడారు. ప్రతీ నెల 10లోపు జీతాలు చెల్లించాల్సి ఉండగా ఎప్పుడు ఖాతాలో జమ చేస్తారో తెలవడం లేదన్నారు. వేతనాలు సరైనా సమయంలో చెల్లించాలన్నారు. డ్రైవర్లు మాట్లాడుతూ.. ఎస్‌వీఈసీ కంపెనీలో ఓ అధికారి తమపై దురుసుగా ప్రవర్తిస్తున్నాడని వాపోయారు. ఈ సమావేశంలో గుమ్మడి రమేష్, బోద్దుల హరీశ్, సతీష్, చంద్రమౌళి, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమ్మె


మద్దతు తెలుపుతున్న నాయకులు

ఏటూరునాగారం: మండల కేంద్రంలో చేపట్టిన ఆశ్రమ గిరిజన పాఠశాలల డైలీవేజ్ వర్కర్లసమ్మె కొనసాగుతుంది. పెండింగ్ వేతనాలు చెల్లించాలని సమ్మె చేపట్టగా ఆదివారం ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ నాయకులు మద్దతు తెలిపారు. బతుకమ్మలను పేర్చి ఆటలు ఆడి నిరసన వ్యక్తం చేశారు.

సతీశ్‌కు బెస్ట్ సోషల్ యాక్టివిస్ట్ అవార్డు


అవార్డు అందుకుంటున్న కొట్టె సతీశ్

కాటారం: కాటారం మండలానికి చెందిన స్వయంకృషి స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ కొట్టె సతీశ్‌కు అరుదైన గౌరవం దక్కింది. గత కొన్నేళ్లుగా స్వచ్ఛంద సంస్థ ద్వారా సతీశ్ చేస్తున్న సేవలను గుర్తించి డాక్టర్ దాసరి నారాయణరావు స్మారక ప్రతిభ కళా సేవా బెస్ట్ సోషల్ యాక్టివిస్ట్ 2025 అవార్డుకు ఎంపిక చేసింది. ఫ్రెండ్‌షిప్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సలహాదారుడు దరువు అంజన్న, మా అసోసియేషన్ ఈసీ మెంబర్ మాణిక్‌రావు చేతుల మీదుగా సతీశ్ ఈ అవార్డును అందుకున్నారు. సతీశ్ అవార్డు అందుకోవడంపై పలువురు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

వైద్య సేవలపై అవగాహన


వైద్య సేవలను పరిశీలిస్తున్న విద్యార్థులు

మల్హర్: మండలంలోని ఎడ్లపల్లి మోడల్ స్కూల్‌లో చదువుతున్న ఒకేషనల్ ఇంటర్మీడియేట్ విద్యార్థులకు కోర్స్(ఇంటర్న్‌షిప్ క్లాసెస్)లో భాగంగా ఒకేషనల్ ట్రైనర్ విజయ ఆధ్వర్యంలో వైద్యులు అందిస్తున్న వైద్య సేవలపై అవగాహన కల్పించారు. కోర్స్‌లో భాగంగా మండల కేంద్రం తాడిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆదివారం విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో వైద్య సిబ్బంది రోగులకు అందిస్తున్న వైద్యం అందిస్తున్న తీరును పరిశీలించారు. అలాగే వైద్య సిబ్బందితో కలిసి రోగులకు బీపీ, జ్వర పరీక్షలు, గ్లూకోస్ పెడుతున్న తీరులో శిక్షణ పొందారు. దసర సెలవుల్లో భాగంగా వారం రోజుల పాటు వైద్య సేవలపై విద్యార్థులు శిక్షణ తీసుకోనున్నట్లు ట్రైనర్ విజయ తెలిపారు.

సీఎం పర్యటనను జయప్రదం చేయాలి

ఎస్ఎస్‌తాడ్వాయి: మేడారానికి ఈనెల 23న వస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనకు విజయవంతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని సమ్మక్క ఆర్చీ ద్వారం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మేడారం జాతర అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి సీఎం రేవంత్‌రెడ్డి జాతరకు ముందుగా రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. మండలంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, మహిళలు, పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మేడారం జాతర చైర్మన్ అరెం లచ్చు పటేల్, పీఏసీఎస్ చైర్మన్ పులి సంపత్, మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, మండల ఉపాధ్యక్షుడు ఇప్ప నాగేశ్వర్ రావు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ పాక సాంబయ్య, సతీష్ కుమార్ ఉన్నారు.